# చారిత్రాత్మక విశ్లేషణ

## (Historical Analysis)

ఇది అపొస్తలుడైన పౌలు కొరింథీ సంఘానికి వ్రాసిన పత్రికల యొక్క నియమాను సారమైన అధ్యయనము (principled study). సంఘములో ఉన్న కలహములను గూర్చి పౌలుకు క్లోయె ఇంటివారు సమాచారమందించిన తరువాత అతడు ఈ వరుస పత్రికలను వ్రాసాడు. పౌలును, అపొల్లోను, కేఫాను లేదా క్రీస్తును వెంబడించడానికి సభ్యులు విడిపోతున్నారు. రోమన్ కథోలిక్ సంఘంతో మార్టిన్ లూథర్ విభేదించిన తరువాత ఇలా సాధారణంగా జరిగించిన మొదటి సందర్భం ఇలాంటిదే కావచ్చు. బలమైన వర్తమానికుని బోధలను అనుసరించే అలవాటు విభేదించబడిన సంఘాలను వృద్ధి చేసింది. పునాదినిర్మాణ రాళ్ళలో ఒకడిగా కేపాను గూర్చి తమ మతపరమైన భ్రమ చుట్టూ రోమన్ కథోలిక్ సంఘము వృద్ధిచెందింది.

“వేదిక మీది వర్తమానికుడు” అనే ఉద్దేశము సంఘాలలో యాజకపరమైన శక్తిగా మారినప్పుడు కొరింథీ సమస్య దానికదే అక్కడ కూడా బయట పడుతుంది. ఇది మత బృందాలన్నిటిలోను ఒక సాధారణ సమస్య. ఇది ప్రభువు సంఘములో కూడా ఒక సమస్యగా ఉండెను మరియు ఉన్నది. సమస్యను జయించునట్లు సంఘానికి సహాయపడుటకై పౌలు ఎంతగానో ప్రయాసపడు చుండగా ఈ పత్రికలను వ్రాయుటకై పరిశుద్ధాత్మ అతడ్ని నడిపించెను. అయితే, దీనిని పౌలు -దేవుని జ్ఞానానికి విరుద్ధంగా ఉన్న మనుష్య జ్ఞానంలో సంఘసభ్యులు పట్టబడిన సందర్భం అని వర్గీకరించాడు (1 కొరింథీ. 1:17). కాబట్టి, ఈ పత్రికల యొక్క మన అధ్యయనంలో మనము “దేవుని జ్ఞానము” వలన వెలిగించబడుటకు వెదుకుతాము.

మనం ఈ పత్రికలకు మంచి వ్యాఖ్యానకర్తలుగా ఉండాలి; లేదంటే, మనము మనుష్య జ్ఞానము చేత ప్రభావితం చెంది జయించబడతాము. పౌలు మరియు తన తోటి జతపనివారు పునాది వేసి అకయను వదిలి వెళ్లిన తర్వాత సంఘాన్ని చీల్చింది ఏమిటో తెలుసుకోవడానికి, మనం కొరింథీ పత్రికల నుండి మరియు ఇతర బైబిలు మూలాల నుండి నేర్చుకోవలసిన అవసరం ఉంది (1 కొరింథీ. 3:10). మనము చారిత్రాత్మక విశ్లేషణ చేద్దాము. మనం గనుక ఈ పనిని చేయాలని కోరుకోకపోతే, సమస్యను పరిష్కరించడానికి పౌలు ఏం చెప్పాడో మనం అర్థం చేసుకోలేము. సూత్రం ఏమిటంటే, “మనకు సమస్య గురించి తెలియకపోతే, సమస్యను పరిష్కరించడానికి దేవుని జ్ఞానాన్ని మనం అన్వయించలేము.”

బలంలేని, నిస్సారమైన వ్యాఖ్యానము (poor interpretation) ఎల్లప్పుడూ సిద్ధాంతపరమైన విభజనకు కారణమవుతుంది. గలతీయ సంఘాల కోసం అపొస్తలుడైన పౌలుకు పరిశుద్ధాత్మ ద్వారా యేసుక్రీస్తు ఈ క్రింది వర్తమానాన్ని ఇచ్చాడు (యోహాను 16:12-15; 1 కొరింథీ. 2:10-12). “మేమిది వరకు చెప్పిన ప్రకార మిప్పుడును మరల చెప్పుచున్నాము; మీరు అంగీకరించిన సువార్త గాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవును గాక!” (గలతీ. 1:9). యేసు ఏ సంఘం కోసమైతే చనిపోయాడో ఆ సంఘమైయున్న క్రీస్తు శరీరంలో విభజన అనేది అంగీకరించబడదు (ఎఫెసీ. 1:22, 23; అపొ. కార్య. 20:28).

ఈ క్రింద ఉన్నవి 1వ భాగంలోని పాఠముల పేర్లు. మన చారిత్రాత్మక విశ్లేషణలో సహాయము చేయడమే ఈ పాఠముల ఉద్దేశం. 2వ భాగం సాహిత్యపరమైన విశ్లేషణను గూర్చి ఉంటుంది. పౌలు కొరింథీ సంఘానికి వ్రాసిన దానిలో చారిత్రక సందర్భాన్ని సందర్భాన్ని గూర్చి అతడేమి చెప్పాడో మనం అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేద్దాము.

ఒకటవ పాఠం : **పౌలు కొరింథును చేరుట.**

రెండవ పాఠం : **పౌలు, అపొస్తలునిగా పిలువబడినవాడు**

మూడవ పాఠం : **సాతాను యొక్క అబద్ధ అపొస్తలులు.**

నాలుగవ పాఠం : **చారిత్రాత్మక విశ్లేషణా సారాంశము.**

ఐదవ పాఠం : **కాలాన్ని నిత్యత్వంలోనికి సర్దుట.**